

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 6 జూన్ 2025 పేజీలు 8


# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూసే బాధ్యత నాది

- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- మొదటి విడత రానివారు బాధపడవద్దు, భయపడవద్దు అధైర్య పదకూడదు.
- ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇల్లు రాకూడదు
- పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇప్పిస్తా







మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూసే బాధ్యత నాదేనని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన చండూరు మున్సిపాలిటీ,చండూరు,మర్రిగూడ నాంపల్లి,ఘట్టుప్పల్ మండలాల ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కనీసం పదివేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కావాలని ,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని, ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దని, భయపడవద్దని, అధైర్య పడకూడదని తెలిపారు. మొదటి విడతన అర్హులైన నిరుపేదలకు 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండగా, మిగిలిన వారందరికీ రెండవ విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు అనేది ఆత్మ గౌరవం అని, ఇంటితోనే మహిళకు అందం వస్తుందని, గత పది సంవత్సరాలలో ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు కట్టిన పాపాన లేదనీ విమర్శించారు. అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదని, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇల్లు రాకూడదని, ఈ బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కొంత మంది నిరుపేదలు ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్నారని, అలాంటి వారికి సైతం ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం ఇంటి కోసం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు సరిపోవని ,ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున డిస్కౌంట్ పై సిమెంట్ ఇచ్చే విధంగా లబ్ధిదారులకు మేలు జరిగేలా మాట్లాడతానని తెలిపారు.తాను నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నిరుపేద కుటుంబాల అందరికీ సొంతింటి కళ నెరవేరే వరకూ తను పోరాడుతానని తెలిపారు.అనంతరం శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం సంతోషమని అన్నారు. నియోజకవర్గంలో సుమారు పది వేల మంది వరకు నిరుపేదలు ఉన్నారని, వారందరికీ ఇల్లు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇల్లు అనేది ఇల్లు మాత్రమే కాదని, ఆత్మ గౌరవం పెంచే కార్యక్రమం అన్నారు . ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేశామని, ఇందుకుగాను 200 మంది లబ్ధిదారులకు ఒక గజటెడ్ అధికారిని నియమించి జాబితాను పరిశీలించి జిల్లాస్థాయిలో వచ్చిన జాబితాను 5% ర్యాండం పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. మునుగోడు నియోజకవర్గం లో గురువారం 2100 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల పట్టాలు పొందినవారు 30 రోజుల్లో ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేయాలన్నారు.స్థానిక ఇసుక రీచుల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా ఇస్తామని,లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, 600 చదరపు అడుగులకు పరిమితం కావాలని, ఇండ్లు పూర్తయ్యేలోపు 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో వేస్తామని,లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.అనంతరం నియోజకవర్గం పరిధిలోని మండలాల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పీ.రాజ్ కుమార్,చండూరు ఆర్డీవో ఎస్.రమణా రెడ్డి,చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,వట్టికోటి శేఖర్,మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సురేందర్ రెడ్డి,మందుల బీరప్ప,వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌క్యాంపు నిర్వహించడం అభినందనీయం : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని వారి ఆరోగ్య పరిరక్షణ కొరకు మున్సిపాలిటీ వారు హెల్త్‌క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు పరిశీలించి, కార్మికుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి క్యాంపులో పరీక్షల అనంతరం ఎవరికి అయినా జబ్బు ఉన్నదని తెలితే వారిని ఆసుపత్రికి పంపించి మెరుగైన వైద్యం అందించాలని మున్సిపల్ కమీషనర్‌కు ఆదేశించారు. వెంటనే ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్‌కు నేరుగా ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు, కమీషనర్ బి శ్రీనివాస్, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డాక్టర్ మల్సూర్, డాక్టర్ ప్రవళిక, గౌస్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, యాదగిరి, వైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతి రావ్ పులే భవన్, సంత్ సేవాలాల్ భవన్, అంబేద్కర్ భవన్ ల పరిసరాలలో మొక్కలు నాటిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వలన పర్యావరణం పూర్తిగా కాలుష్యంగా మారిపోతుంది కావున పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పారావీల్' కర్టెన్ రైజర్





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అఖండ మెజారిటీతో గెలుస్తుందని ఆక్యురేట్ గా పర్ఫెక్ట్ సర్వే ఇచ్చిన కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ సంస్థ పారావీల్ అనే యాప్ ను తయారుచేసింది. భారతదేశపు తొలి రియల్ టైమ్ పబ్లిక్ ఇంటెలిజెన్స్ యాప్‌గా పారావీల్ ను ఈ నెల 12వ తేదీ నుంచి ప్రజల ముందుకు తీసుకొస్తోంది కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ సంస్థ. పారావీల్ యాప్ కర్టెన్ రైజర్ ఈవెంట్ హైదరాబాద్ వెస్టిన్ హోటల్లో ఘనంగా జరిగింది. యాంకర్ సుమతో కలిసి ఈ యాప్ ను కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ అధినేత కిరణ్ కొండేటి లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ అధినేత కిరణ్ కొండేటి మాట్లాడుతూ – జూన్ 4వ తేదీ మా సంస్థకు ప్రత్యేకమైన రోజు. గతేడాది ఇదే రోజున ఏపీ ప్రజలు మా కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ సంస్థ గురించి మాట్లాడుకున్నారు. కూటమి గెలుస్తుందని మేము ఇచ్చిన సర్వే ఆక్యూరేట్ గా నిజమైంది. ప్రజల నాడిని మా సర్వే ద్వారా వెల్లడించాం. అంతేగానీ మేము ఏ రాజకీయ పార్టీని సపోర్ట్ చేయడం లేదు వ్యతిరేకించడం లేదు. ఇప్పుడు మా సంస్థ నుంచి పారావీల్ వెబ్ సైట్, యాప్ లాంఛ్ చేయడం సంతోషంగా ఉంది. ఇది భారతదేశపు ఫస్ట్ రియల్ టైమ్ పబ్లిక్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్. ఏపీలో మొదట ప్రారంభిస్తున్నాం. ఈ నెల 12 నుంచి మా వెబ్ సైట్, యాప్ అందుబాటులోకి వస్తుంది. క్రమంగా ఇతర రాష్ట్రాల్లో కూడా మా ప్లాట్ ఫామ్స్ ప్రారంభిస్తాం. రాజకీయాల్లో ఉన్న వారికి రాజకీయాల్లోకి రావాలనుకునేవారికి నియోజకవర్గంలో ఉన్న సమస్యలేంటి అనేది తెలుసుకునేందుకు మా పారావీల్ వెబ్ సైట్, యాప్ ఉపయోగపడుతుంది. ఒక్కో నియోజకవర్గంపై 36 అంశాలతో 100 పేజీలకు తగ్గకుండా సమగ్ర సమాచారాన్ని పొందుపరిచాం.

# ఆరోగ్యవంతమైన వంట కోసం సఫోలా కొత్త కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ శ్రేణి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వినియోగదారుల ఆరోగ్య పర మైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రముఖ ఎఫ్ ఎంసీజీ సంస్థ మారికో లిమి టెడ్ తన ప్రసిద్ధ బ్రాండ్ సఫోలా ద్వారా కొత్త కోల్డ్ ప్రెస్డ్ వంటనూనెల శ్రేణిని మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. సింగిల్, డబుల్ సీడ్ వేరియంట్లలో ఈ ఆయిల్స్‌ను విడుదల చేస్తూ, హృదయ ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ఈ శ్రేణిని అభివృద్ధి చేశారు.కొత్తగా ప్రవేశపెట్టిన సఫోలా డ్యుయల్ సీడ్ కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్‌లో వేరుశెనగ %ఒ% నువ్వులు, వేరుశెనగ %ఒ% సన్‌ఫ్లవర్ మిశ్రమాలు లభించనున్నాయి. అలాగే, 100 శాతం వేరుశెనగ, 100 శాతం నువ్వులు, 100 శాతం ఆవాలు వంటి సింగిల్ సీడ్ వేరియంట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ ఆయిల్స్ మోనో మరియు పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలతో సమతుల్యంగా ఉండి, సహజ రుచిని చెక్కుచెదరనివ్వకుండా, రోజువారీ వంటలకు అనువుగా ఉంటాయని సంస్థ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా మారికో ఇండియా కోర్ బిజినెస్ సీఈవో ఆశిష్ గౌపాల్ మాట్లాడుతూ "భారతదేశంలో కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ విభాగం వేగంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సఫోలా ఆయిల్స్ విభాగంలోకి అడుగుపెట్టడం ఒక సహజమైన వ్యూహాత్మక నిర్ణయం. భారతీయ కుటుంబాల పోషక అవసరాలను బట్టి, ఉత్తమ నాణ్యత కలిగిన ఆయిల్స్‌ను అందించేందుకు ఈ శ్రేణిని రూపొందించాం," అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఆయిల్స్ అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రారంభించిన మారికో సంస్థ, వినియోగదారులకు ఇంటికే డెలివరీ అయ్యేలా ప్రముఖ ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై వీటిని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రారంభధరలుగా 1 లీటర్ ఆవనూనె రూ.356, వేరుశెనగనూనె రూ.506, నువ్వులనూనె రూ.719గా నిర్ణయించారు. గత అయిదు దశాబ్దాలుగా హృదయ ఆరోగ్యంపై దృష్టి పెట్టిన బ్రాండ్‌గా నిలిచిన సఫోలా, ఈ నూతన శ్రేణితో ఆరోగ్యపరమైన వంట నూనెల విభాగంలో తన స్థాయిని మరింత పెంచుకునేందుకు సిద్ధమైంది

# 200 మొక్కలు నాటిన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సిబ్బంది





హైదరాబాద్, మేజర్ న్యూస్: పర్యావరణాన్ని కాపాడుకోవడం మనలో ప్రతి ఒక్కరి బాధ్యత అని.. అందుకోసం అందరూ విరివిగా మొక్కలు నాటాలని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ దేవానంద్ కొలాతోడి తెలిపారు. మొక్కలతోనే ఆక్సిజన్ వస్తుందని, ప్రస్తుత తరుణంలో దాని అవసరం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. వాహనాల నుంచి, ఇతర రూపాల్లో వచ్చే కాలుష్యాన్ని అధిగమించాలంటే మొక్కలు నాటడం ఒక్కటే మార్గమని చెప్పారు. "మనల్ని కాపాడే ఈ భూగ్రహానికి తిరిగి మనం ఇవ్వగలిగే మార్గం.. మొక్కలు నాటడమే. మనందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఈరోజు చేపట్టిన ఈ కార్యక్రమం ఒక చిన్న, అర్థవంతమైన ముందడుగు. మనమంతా కలిసి ప్రజలను కాపాడే పర్యావరణం ఉండే ప్రపంచాన్ని సృష్టిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలోని సనత్‌నగర్ ప్రాంతంలో గల కంజపెరల్ లక్ష్మీనారాయణ యాదవ్ (కేఎల్ఎన్ యాదవ్) పార్కులో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన పలువురు వాలంటీర్లు 200 మొక్కలు నాటారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఆస్టర్ ప్రైమ్ వాలంటీర్ల గో గ్రీన్ అనే కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని కాపాడాలన్న ఉద్దేశం, నగరంలో కాలుష్యం అధికంగా ఉండే ప్రాంతాల్లో మరింత పచ్చదనాన్ని పెంచేందుకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రిలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది, స్థానికులు, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. తద్వారా ఆరోగ్యకరమైన పర్యావరణానికి బాటలు వేశారు.

# తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా సంకూరి శ్రీకాంత్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా సంకూరి శ్రీకాంత్ ని ఎన్నుకోన్నారు. ప్రపంచ మానవ హక్కుల సంఘం డైరెక్టర్ ఎం సుబ్బారెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెల్లా గీత రెడ్డి సంకూరి శ్రీకాంత్ ని తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి జిల్లా ఎసిపి సైదులు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలంలోని కేశబోయిన నాగరాజు కుమారుడి వివాహం లక్ష్మా రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా ముల్కలకాల్వ గ్రామానికి చెందిన భోగబోయిన గంగయ్య యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో, మిర్యాలగూడ పట్టణంలో జరిగిన గంధం సత్యనారాయణ కుమార్తె వివాహ వేడుకలో, సుందర్ నగర్ కు చెందిన తురక సైదులు కుమార్తె వివాహ వేడుకలో, దొండవారిగూడెంకు చెందిన తరి వెంకటమ్మ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయ సింహా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డులో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ చేసిన తంగళ్ళపల్లి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపాలిటీ లోని 35 వ వార్డ్ ఆర్బీ నగర్‌కు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో మంజూరైన ప్రభుత్వ ఇంటి నిర్మాణానికి గురువారం టి పీసీసీ డేలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి లు ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకంలో ఇంద్రమ్మ గృహ నిర్మాణ పథకం ప్రధానంగా పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు కూడు, గుడ్డ, నీడ మొదటి ప్రాధాన్యత చేకూర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని 33 జిల్లాల్లో మొదటి విడతగా ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని 35 వార్డులో ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి కల సాకారం కానున్నదని అన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వము అందించే లక్ష్యాలను ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి పేదవానికి గృహ నిర్మాణం అందే విధంగా అంచలవారిగా ప్రభుత్వ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పారదర్శకంగా అర్హులైన ప్రతి పేదవానికి అందజేస్తుందని ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణం చేపట్టే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ పథకంలో గృహ నిర్మాణ పథకం మంజూరు చేసినందుకు లబ్ధిదారులు వార్డ్ కౌన్సిలర్ కు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి హమీద్ షహదా జహంగీర్ కాంగ్రెస్ నాయకులు, కూర శివకుమార్, మైనార్టీ రాష్ట్ర నాయకులు రఫీ గౌరీ, షాపిద్దిన్, ప్రజలు వార్డు ఇంచార్జ్ నరేష్, తేజస్వి యాదవ్, హౌసింగ్ ఏఈ హరి, వేణు, శ్రీను, నాగరాజు, నాగరాజు, వినోద్, తదితరులుపాల్గొన్నారు.

# 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం - పర్యావరణాన్ని కాపాడుదాం" : డాక్టర్ ఇర్ఫాన్ ఆక్షన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : పర్యావరణాన్ని కాపాడుదామని ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్షన్‌ఎయిడ్ ఆధ్వర్యంలో ఈరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతీ సంవత్సరం ప్లాస్టిక్ వినియోగం అంతకు అంతగా పెరుగుతున్నదని దీని మూలంగా పర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందని అన్నారు.ప్రముఖ పర్యావరణవేత్త సాగర్ ధార మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈసంవత్సరం ప్లాస్టిక్ ని అంతం చేద్దాం అనే దీమ్ తో అన్ని దేశాలు ఈరోజు కార్యక్రమాలు జరుపుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం అధికామవ్వడం మూలంగా మొత్తం జీవ వైవిద్యానికే ప్రమాదం వచ్చిపడిందని, ప్లాస్టిక్ కాలుష్యం మూలంగా భూతాపం పెరిగి సహజ వనరులు, జలవనరుల లభ్యత తగ్గుతున్నదని, భూసారం క్షీణిస్తుందని అన్నారు. మరోవైపు అటవీ విస్తీర్ణం కుచించుకుపోవడంతో వృక్తి మరియు జంతు సముదాయాల సంఖ్య అంతరించిపోతుందని అన్నారు.జిల్లా పశు గణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఏరువాక కేంద్రం, డాట్ సెంటర్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల జీవకోటి మనుగడే ప్రమాదకరంగా మారిందని, పశువులు, మూగ జీవాలు సైతం ప్లాస్టిక్ మూలంగా అనారోగ్యం పాలౌతున్నాయని అన్నారు. వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువుల వాడకం కూడా అనేక రోగాలకు కారణమవుతున్నదని క్రమంగా రైతులందరు సేంద్రీయ వ్యవసాయం వైపు ఆలోచనలు చేయాలన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ మరియు సంతకాల ప్రచార ఉద్యమ క్యాంపెన్ జరిగింది. ఈకార్యక్రమానికి కమ్యూనిటీ ట్రైనర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ఎల్ ఆర్పీ ప్రతినిధులు కవిత, శోభారాణి, చంద్రకళ, మాధవి, కానుగంటి శ్రీశైలం, ప్రతిభ, భానుకుమార్, జగన్, నర్సింహ రాజు లు ప్రసంగించగా అరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకిచ్చిన హామి మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు

★కొల్కులపల్లిలో లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి






మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 05): 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ఇండ్లులేని పేదలకిచ్చిన హామి మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలానికి మూడు విడతలుగా వందలాది ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయగా ప్రస్తుతం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాడ్గుల మండలానికి మొదటి విడతగా 504 ఇండ్లు మంజూరయ్యాయని, తొందరలోనే రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు ఎమ్మెల్యే కసిరెడ్డి హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు కొల్కులపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు పుల్లెమల అలివేలు, పుల్లెమల జయమ్మ, గుల్లకుంట్ల పద్మ, సురిగి జంగమ్మ, గుల్లకుంట్ల సునితల ఇంటి నిర్మాణాలకు స్థానిక ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత కొలతల్లోనే ఇంటి నిర్మాణం చేపట్టి నిర్మాణ పురోగతిని బట్టి ప్రభుత్వం ద్వారా 5లక్షల రూపాయల బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, నాయకులు కొత్త మల్లయ్య, గుమ్మడవెల్లి జంగయ్య, వెంకన్న, చంద్రయ్య, సురిగి జంగయ్య, శ్రీశైలం, వెంకటేష్, బాల్‌రాజ్, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

–గ్రీన్ తెలంగాణ దిశగా ముందుకు సాగాలి

–రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబరు చింపుల సత్యనారాయణరెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 5) ః పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సనత్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు...పర్యావరణ పరిరక్షణకై కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమకు తాముగా పర్యావరణ పరిరక్షణకు మన ఇంటి నుంచే కృషి చేయాలన్నారు. ప్రపంచ కాలుష్యపు కారణఃగా మారిపోతున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య భద్రత కోసం మరిన్ని పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పారిశ్రామిక కాలుష్యం, వాయు కాలుష్యం లాంటి అనేక రకాల ప్రకృతి విధ్వంసం జరుగుతున్న దశలో పర్యావరణ పరిరక్షణ జరగాలన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మరింత బలోపేతం కావాలన్నరు. కాలుష్యకారక పరిశ్రమల కొనసాగింపులో, అనుమతుల కేటాయింపులో చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి చర్యలు ప్రజలకు ఎంతో మేలు కలిగేలా, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం గట్టిగా పని చేసి గ్రీన్ తెలంగాణ దిశగా కృషి చేసి ముందుకు సాగాలన్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు గుగులోత్ రవి తదితరులు ఉన్నారు.

# లచ్చం పేటలో రైతుల వద్దకే రెవెన్యూ అధికారులు

- రైతుల కష్టాలు తీర్చడమే భూ భారతి.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు.






జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్ 6): మందలపరిధి లో నీ లచ్చం పేట లో గురువారం నాడు జరిగిన రైతు సదస్సు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాజీ సి ఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో ధరణి నీ తీసుక వచ్చి రైతన్నలకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి నీ బంగాళా ఖాతం లో కలిపుతమని ఆయన హామీ ఇచ్చారు. అప్పుడు ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డి కి దక్కిందని రాజు అన్నారు. అనంతరం స్థానిక రెవెన్యూ సినియర్ అస్తెంట్ ఎస్. మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతు కు తెలుపాలని ఆయన అన్నారు. రైతులను ఉద్దేశించి ఆయన మీ గ్రామములోని రైతులకు భూముల ఇబ్బందులు పడుతున్నారో వారి కోసం ఈ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకే ఇప్పుడు ఈ గ్రామములో నిర్వ ఇస్తున్నామని ఆయన తెలిపారు. మీకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు . ఈ గ్రామములో మొత్తం దరఖాస్తులు 15. వచ్యాని వాటిలో 11. దరఖాస్తులు పరిష్కరించమని ఆయన తెలిపారు. మిగతా 4. రిజెక్ట్ చేశామని మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో రాకేష్. రామస్వామి. వెంకటేశ్. పద్మా. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్క రేపటి తరానికి జీవాన్ని ఇస్తుంది





మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 6)ః ప్రతి మొక్క రేపటి తరానికి జీవాన్ని ఇస్తుందని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. 100 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం మణికొండ మున్సిపల్ లోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ విభాగంలో విశిష్ట సేవలందించిన పారిశుద్ధ కార్మికులకు కమిషనర్ ప్రదీప్‌కుమార్ సేవా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి తిరుమల హిల్స్ వరకు ర్యాలి నిర్వహించి 100 మొక్కలను నాటారు. అలాగే పందెం వాగు వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు మున్సిపల్‌సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, డి.ఈ శివసాయి, ఏ.ఈ. సంజయ్, బ్రహ్మకుమారి సంస్థ వారు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఆర్కపల్లిలో కుమ్మర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 05): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో గురువారం కుమ్మర సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ శాలివాహన కుమ్మర సంఘం సభ్యులు హాజరుకాగా సంఘం రాష్ట్ర నాయకులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, సిరుసవాడ యాదగిరి ప్రజాపతి, ఆర్కపల్లి మాజీ ఏకగ్రీవ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్ ప్రజాపతిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా సిరుసవాడ పాండుప్రజాపతి, కోశాధికారిగా రాజ్‌కుమార్ ప్రజాపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కోశాధికారులను కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు సిరుసవాడ లక్ష్మయ్యప్రజాపతి,శేఖర్, జంగయ్య, గణేష్ , శివ, ప్రభాకర్, యాదగిరిలతో పాటు సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, రమేష్ , రాజశేఖర్, దశరథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 05) : మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన చిందం ఐలమ్మ, కొమురయ్యల కుమారుడు శేఖర్, వరలక్ష్మీ ల విహహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు చీరాల రమేష్, నాయకులు చిందం రఘుపతి, వనపర్తి బద్రినాథ్ గుప్తా, వెంకటేష్, చిందం జంగయ్య తదితరులు ఉన్నారు.


## పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలీ : రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనీ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు తరారి సహదేవుడు అధ్యక్షతన మునుగోడు మండలం ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో వెంటనే నూతన పింఛన్లు విడుదల చేయడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఏడాదిన్నర పాలన పూర్తి కావస్తున్న రాష్ట్రంలో గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన పింఛన్లు మాత్రమే ఇస్తూ నేటికీ రాష్ట్రంలో ఏ ఒక్క నూతన పింఛన్ ను కూడా మంజూరు చేయకుండా పింఛన్ దారులను జీవితాలతో చెలగాటమాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రమాదాల కారణంగా తమ అవయవాలను కోల్పోయి వైకల్యంతో బాధపడే వికలాంగులకు భర్తను కోల్పోయి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న, వితంతువులకు వయసు మీద పడి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయకుండా ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేసి రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడడంతో పాటు కాంగ్రెస్ పార్టీ %ూ×జజ% ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఈ ముట్టడి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి ,సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి, జిల్లా మహిళా నాయకురాలు అలివేలు, సంఘం చండూరు మండలం అధ్యక్షుడు ఆకారపు వెంకన్న, సంఘం చండూరు మండలం మహిళా అధ్యక్షురాలు కారింగుల రేణుక ,చండూరు మండలం యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ ,చండూరు మండల ఉపాధ్యక్షుడు పి రవి, మునుగోడు మండల ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య, చండూరు మండల మహిళా నాయకురాలు షారోను రమేష్, మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి ఈదా పరమేష్, సంఘ మునుకోడు మండల నాయకులు సత్యనారాయణ, సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సరికొండ నాగరాజు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ చెందిన మారబోయిన ఉపేందర్ శ్రావణి గురువారం వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ముకుందాపురం ప్రథమ చికిత్స వైద్యుడు సరికొండ నాగరాజు, వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోళ్ళ ఆది రెడ్డి, పోరెడ్డి భూపాల్ రెడ్డి, పనసగాని వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జ్యోతి కోరారు. గురువారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై భూభారతి చట్టం ను ప్రభుత్వం తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ సదస్సులో 19 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్, ఆర్ ఐ సుమన్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు.వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## ముత్యాలమ్మ గుడి పున ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం నాలుగో వార్డు రాంనగర్ బంధంలో ముత్యాలమ్మ గుడి పున ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు దేశ గురువు సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం, పోతురాజు విగ్రహాలను గ్రామస్తులు అందరూ కలిసి దేశ గురువు సమక్షంలో వడ్లల్లో ఉంచారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఎండీ జకీర్ హుస్సేన్ జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం లోని స్థానిక క్యాంపు ఆఫీస్ ప్రముఖ ప్రెస్ ఫోటో గ్రాఫర్ ఎండీ జకీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా వారి కి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు .దాదాపు 18సంవత్సరాలు నుండి పార్టీ లకు అతీతంగా తను సేవలు అందిస్తూ భువనగిరి ప్రజలు మన్నే లా పొందరు అని తెలిపారు .ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు రావు రేఖ ఏడుమేకల మహేష్.కాకునూరి మహేందర్. సాయి కుమార్.అశోక్. మాసూద్. కాశి. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన చక్రి యువసేన



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ చెందిన కొండపల్లి వెంకటయ్య రమణ కుమార్తె వివాహ శుభకార్యానికి ప్రకాష్ నగర్ 8 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ వాళ్ల ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని తానే స్వయంగా పెళ్లి భోజన కార్యక్రమానికి కావలసిన బియ్యాని చక్రీ యువసేన టీం ఆధ్వర్యంలో వాళ్ల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. పెళ్లి శుభకార్యానికి భోజన కార్యక్రమానికి సహాయం అందజేసిన 8వ వార్డు ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో చక్రి యువసేన టీం సభ్యులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో భూమి సారవంతం తక్కువ పెట్టుబడి : మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ

### - పంట మార్పిడి విధానంపై పలివెలలో రైతులకు అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : పంట మార్పిడితో భూమి సారవంతం అవుతుందని తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ అన్నారు.గురువారం మండలంలోని పలివెల గ్రామం రైతువేదికలో పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పత్తి విత్తనాలు కొనేముందు తీసుకోవలసిన జాగ్రత్తల పైన రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలని, బిల్లులపై ముద్రించిన వివరాలు విత్తన ప్యాకెట్ పైన ముద్రించినవా లేదా చూసుకోవాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.మంచి వర్షాలు పడిన తర్వాత భూమిలో పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని తొందరపడి విత్తనాలు విత్తుకోకూడదు సూచించారు.భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు రైతు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు నెంబర్ తో పాటు ఆధార్ నంబర్ కి లింకు ఉన్న ఫోన్ నెంబరును వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్ వద్దకు తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం చేసుకుని ప్రతి రైతు వారి ఆరోగ్యం కాపాడుకోవాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం.

## సిఎం సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, ఎంపీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలో జరగబోయే సిఎం సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, యాదగిరిగుట్ట మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి వాణీ భరత గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి గౌడ్, కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి



కోదాడ, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా పట్టణంలోని 14 వ వార్డు శ్రీరామ నగర్ లో ఉమెన్ ఫర్ ట్రీ వనమహోత్సవం కార్యక్రమంలో మహిళలకు మొక్కలను పంపిణీ చేసి అనంతరం ఆ మొక్కలను నాటి మాట్లాడారు.భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం వార్డులో డ్రైనేజీల వద్ద దోమల మందును పిచికారి చేయించి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాయి లక్ష్మి, ఏ ఈ అంజలి, ఎస్సై సురేష్, ఈఈ భవాని, వెంకన్న, వార్డు ప్రజలు బొలిశెట్టి కృష్ణయ్య, నాగమల్లేశ్వరి, ఆర్పి మమత వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్ధార్ రాగ్యా నాయక్ కోరారు.గురువారం మండలంలోని నడిగడ్డ గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోని పరిష్క రించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్ సాయి, జూనియర్ అసిస్టెంట్లు స్వామి,పాపయ్య,ప్రసాద్, విఆర్ఏలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలోని గట్టుసింగారం రెవెన్యూ పరిధిలో కాడి ఎద్దు విద్యుత్ ఘాతంతో గురువారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు దేశబోయిన శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం గురు వారం చేనులో గుంటక తోలి రోజువారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా ట్రాన్స్ ఫార్మర్ కిందికి ఉండడంతో దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెం దిందని వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ పూర్వం నుండి కిందికి ఉండడం వల్లనే తన కాడెద్దు చనిపోయిందని బాధిత రైతు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమా దకరమైన ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తించి మూగ జీవాలకు తగలకుండా ఎత్తులో ఉం చాలని నేలపైన పరిచిన కరెంట్ తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు శ్రీశైలం ఎద్దు సుమా రు డెబ్బై వేలు ఉంటుందని ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరు తున్నారు.

# టోల్ ఫీజులు వసూలు చేసినంత శ్రద్ధ రహదారుల పై దృష్టి పెట్టండి

**- ఫుట్ పాత్ లపై దుకాణాలు ఖాళీ చేయించాలి - అండర్ పాసులు ఏర్పాటు చేయాలి**



మునగాల, మేజర్‌న్యూస్ : నేషనల్ 65 హైవే రహదారిపై ఉన్న గ్రామాలలో అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ గురువారం పత్రిక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జిలు లేకపోవడం వలన ఎంతోమంది అభాగ్యుల జీవితాలు గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు, జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన డ్రైనేజీ కాలువలపై పంద దుకాణాలు హెూటల్లు పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నది జిఎంఆర్ వెంటనే ఫుట్పాత్లపై ఉన్న దుకాణాలు ఖాళీ చేయాలని జిఎంఆర్ సంస్థను కోరుతున్నాను అని అన్నారు, కట్ట కొమ్ముగూడెం నల్ల బండ గూడెం క్రాస్ రోడ్డు ఆకుపాముల, ముకుందాపురం, మునగాల, తాడువాయి, మాధవరం, తదితర గ్రామాలలో అండర్పాస్ . బ్రిడ్జి లేకపోవడం వలన ఎంతోమంది జీవితాలు బలైపోయాయని జిఎంఆర్ కంపెనీ టోల్ ఫీజులు వసూలు చేసినంత శ్రద్ధ రహదారిపై ప్రమాదాలు జరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు, జాతీయ రహదారితో సంబంధం లేకుండా సర్వీస్ రోడ్ల నిర్మించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని అన్నారు,జిఎంఆర్ సంస్థ స్పందించకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రేషన్ పంపిణీలో ఇబ్బందులు కలగకుండా చూడాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఇస్తున్న రేషన్ పంపిణీలో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.గురువారం మండలంలోని ప్రభుత్వ చౌకధరల దుకాణాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడం వలన వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. వినియోగదారులు వేలిముద్ర , కాంటా వేయడానికి కొంత సమయం పడుతుందని దీని వలన ఒక్కోసారి సర్వర్ పనిచేయకపోవడం వలన వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేషన్‌డీలర్లు, వినియోగదారుల ఇబ్బందులను తీర్చాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.

# బాధితుడికి మెరుగైన వైద్యసేవలందించాలి



హుజూర్‌న గర్ రూరల్, మేజర్‌న్యూస్ః విద్యుదా ఘాతానికి గురైన బాధితుడు రాజేష్‌కుమార్‌కు మెరుగైన వైద్యసేవ లందించాలని టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా , కాంగ్రెస్ నాయకులు సమ్మెట సుబ్బరాజులు వైద్యులను కోరారు.గురువారం పట్టణానికి చెందిన ఐఎన్‌టియూసి హామాలీ వర్కర్స్ యూనియన్ నాయకుడు కందుల వెంకటేశ్వర్లు కుమారుడు రాజే ష్‌కుమార్ విద్యుదాఘాతానికి గురై గాయపడ టంతో బాధితుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుక రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు బాధితుడు రాజేష్‌కుమార్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యాన్ని అందించారు.కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నాయకులు శ్రీను,విజయ్,సైదులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః బీసీ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.గురువారం మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా రావినూతల ఇందిర మ్మను నియమించి నియామక ప్రతాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మహిళలకు కేటాయించే రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలన్నారు.బలమైన శక్తిగా బీసీ మహిళలు ఎదగాలన్నారు.కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గూడె పు దీపా, బొడ్డు గోవిందరావు, చేపూరి నర్సింహాచారి,చిలకరాజు అజయ్‌కుమార్ ,బండి నాగేశ్వరరావు,యుగంధ రాచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మాచారి, వేముల అఖిల్, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, కొట్టు శేఖర్, వెంకటరత్నం,క్రాంతికుమార్, బ్రహ్మాచారి, కర్నే కృష్ణ, లింగరాజు, వెంకటరమణ, రాగి రాజశేఖర్, ఓరుగంటి మధు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల తహసీల్ధార్ సురగి సైదులు అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పరిధిలోని జానలదిన్నె గ్రామపంచాయతీ ఆవరణలో తహసీల్ధార్ సైదులు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసాన్ని నిర్మూలించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలన్నారు.ప్లాస్లిక్ భూతాన్ని తరిమికొట్టి కాలుష్యాన్ని పారద్రో లాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ, పోలీస్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి, రాపోలు నవీన్‌కుమార్, తకెళ్ల నాగార్జున, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పూర్ణనాయక్ మృతి బాధాకరం



పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని జాన్‌పహడ్‌దర్గా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు రూపావత్ రమేష్ నాయక్ సోదరుడు అయిన రూపావత్ పూర్ణనాయక్ గురువారం మృతిచెందాడు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి రమేష్‌నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్ణనాయక్ మృతి బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాగెండ్ల సైదయ్య, షేక్ మహబూబ్, అలీ,బాణావత్ రాజు, రూపావత్ వెంకటేశ్వర్లు, సైదా,బాలసైదా పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

## – గ్రీన్ ఇండియా చాలెంజ్ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మీనర్సింహ్మారెడ్డి






కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 05):పర్యావరణంలో ఓజోన్ పొర దెబ్బతింటే అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రీన్ ఇండియా చాలెంజ్ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపుమేరకు కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం స్థానిక నాయకులు, పంచాయతి సిబ్బంది, వన ప్రేమికులతో కలిసి ఆయన వివిధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ వాతావరణంలో సమతుల్యతను కాపాడడానికి ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని కోరారు.గత ప్రభుత్వ హాయంలో తెలంగాణకు హరితహారంతో పాటు గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం యజ్ఞంలా కొనసాగిందని గుర్తుచేశారు.ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి, కాలుష్యాన్ని పారద్రోలి, ప్రకృతి విధ్వంసాన్ని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు రెండేసీ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మానవాళి మనుగడకు మూలాధారమైన మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్‌కు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, తెలంగాణ ఉద్యమకారులు, వనప్రేమీకులు, నాయకులు లక్ష్మణాచారి, సిద్దిగారి వెంకటేష్, జల్కం నాగార్జున, మహమ్మద్ ఇర్షాద్, అమృతం పాండు, కొప్పు కృష్ణ, సిద్దిగారి దాసు, పోతగాళ్ల మహేష్, వగ్గు మహేష్, సిద్దిగారి సురేష్, కంబాల శ్రీకాంత్, గురిగళ్ళ కృష్ణ, గంజి చందు, రాయికంటి సురేష్, కరుణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు కొనసాగిన రెవెన్యూ సదస్సులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 05): భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ చట్టం 2025 లో భాగంగా రెవెన్యూ సదస్సును ఆమనగల్లు మండల తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో మునిసిపాలిటీ లోని విట్టాయిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి 3 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 05) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు, చెంచు సేవా సంఘం రాష్ట్ర నేత మండ్లి రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి టిపిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు , కార్యకర్తలకు పంచి పెట్టారు. పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో నాయకులు. గుర్రం కేశవులు మానయ్య, జగన్, బీచ్య నాయక్, లింగంపల్లి ఆనంద్ , మల్లయ్య, ఆనంద్ గౌడ్, కొండల్ రెడ్డి,పూసలి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జీ కొప్పు రాఘవేందర్, ఫరీద్, మహేష్, మైసయ్య, రవీందర్,లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి


## లక్కీ బ్యాంగిల్ స్టోర్, కిడ్స్‌వేర్‌ను ప్రారంభించిన సొసైటీ చైర్మెన్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 5) : యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ లేడీస్ ఎంపోరియం (బ్యాంగిల్ స్టోర్), కిడ్స్‌వేర్‌ను గురువారం చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు తమ కాళ్లపై వారు నిలబడేలా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. ఎంచుకున్న వ్యాపారంలో రాణించేలా కష్టపడాలని తెలిపారు. ప్రొప్రైటర్ కురమూర్తి కుమార్, మానస దంపతులు వ్యాపార రంగాల్లో రాణించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్దన్, మాజీ సర్పంచ్ భీమయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామస్థులు, యువకులు తదితరులు ఉన్నారు.

# మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 5) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరుతూ గురువారం ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను ప్రభుత్వ విప్ అడ్లూర్ లక్ష్మణ్, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి శాసనసభ్యులు దుబ్బ సామ్యూల్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగలకు అన్యాయం జరిగిందని, కేబీనెట్ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఏఐసీసీ పెద్దలు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలిమున్సిపల్ కమిషనర్ శంకర్




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 05) పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ పిలుపునిచ్చారు గురువారం స్వచ్ఛ ధనం– పచ్చదనం అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని. పట్టణంలోని బిసి కమ్యూనిటీ హాల్ ఆవరణలో అంగన్వాడి విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు .అదేవిధంగ100 రోజుల కార్యాచరణ లో భాగంగ మునిసిపల్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత పాటిద్దాం, పచ్చదనం పెంచుదాం అనే నినాదంతో తడి చెత్త, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణ పై ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. రాబోవు రోజులలో ప్రభుత్వ స్థలాలు మరియు పార్కులలో మొక్కలు నాటడమే కాకుండా ప్రజలందరి సహకారం తో వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అంగన్వాడీ టీచర్ .చిన్నారులు కాలనీవాసులు తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి వైద్యురాలు మంజులాది




ఆమనగల్లు మేజర్ న్యూస్, జూన్0 5): ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల దేవి సూచించారు . వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలె అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో గురువారం ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి ప్రజల నుంచి అనుహస్పందన లభించింది. డాక్టర్ మంజులాదేవి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు టిబి, ఎయిడ్స్, షుగర్, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 198 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వ్యాయామం , ఆహార నియమాల ద్వారా మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చు నని వైద్యులు సూచించారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోని సంపూర్ణఆరోగ్యంగా జీవించాలని డాక్టర్ మంజులాదేవి కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రచనా సింగ్, డాక్టర్ శ్రీకాంత్, టీబి సూపర్వైజర్ విజయ్ కుమార్, వైద్య బృందం నాగేశ్వరి , హలీం, భారతమ్మ, గోపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి ,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే ఆరోగ్య భవిష్యత్!

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత - వైద్యాధికారుల పిలుపు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూన్ 5):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. మల్లేశ్వరి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా డా. మల్లేశ్వరి పర్యావరణ ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ,"పర్యావరణ పరిరక్షణ ఒకరోజు కార్యక్రమం కాదు... ప్రతి రోజు జీవనవిధానంగా అంగీకరించాల్సిన అవసరం ఉంది. మొక్కలు నాటి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలి" అని ఉద్దేశపూర్వకంగా సూచించారు."చెట్లు మన ఊపిరి %-% వాటిని పెంచితేనే భవిష్యత్తు హరితంగా ఉంటుంది" అని ఉపజిల్లా వైద్యాధికారిణి డా. శోభారాణి పేర్కొన్నారు."ప్రకృతి అందించిన నీరు, గాలి, భూమి వంటి వనరులను వినాశనం చేయకుండా భద్రపర్చడమే మన బాధ్యత" అని ఆమె హితవు పలికారు.జిల్లా ఎన్సీవీబీడీసీ ప్రోగ్రాం అధికారి డా. శ్రీదేవి మాట్లాడుతూ %-%"పర్యావరణ కాలుష్యంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీన్ని తగ్గించాలంటే ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలి" అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరింటెండెంట్ మోహమ్మద్ సలీం, హెల్త్ సూపర్వైజర్ ఎర్రగిన్నెల విజయ్, వివిధ ప్రైవేట్ ఆరోగ్య సంస్థల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు నెలల సన్న బియ్యం పంపిణీ

## లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు %-% అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/శామీర్ పేట,మేజర్ న్యూస్ (జూన్,5):రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం మేరకు మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లాలో జూన్, జూలై, ఆగస్టు నెలల సన్న బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ మొదలైంది.ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి గురువారం మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టోకెన్ విధానాన్ని అమలు చేయాలని డీలర్లకు సూచించారు. బియ్యం నిల్వల కొరత తలెత్తకుండా ఎంఎల్ఎస్ పాయింట్లతో సమన్వయంతో ముందస్తు స్టాక్ సిద్ధం చేయాలన్నారు. "మూడు నెలల సరుకును ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రతి దుకాణంలో తగినంత నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎక్కడైనా స్టాక్ లోపం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి సరఫరా చేయించాలి," అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ అదే గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. రైతుల ధాన్యం తడవకుండా చూసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్, మూడిచింతలపల్లి తాహశీల్దార్ వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి గోనె హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాస్త్రీయంగా వ్యవసాయ పద్ధతులపై అవగాహన



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 05):రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. రైతులకు శాస్త్రీయంగా వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా డీఏటిటిసి, తాండూరు సమన్వయకర్త టి. లక్ష్మణ్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో రైతులు యూరియా ను అధిక మోతాదులో వినియోగిస్తున్నారని, ఇది మట్టిసారాన్ని నాశనం చేస్తూ దీర్ఘకాలికంగా దిగుబడులను తగ్గించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అధిక యూరియా వాడకంతో వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్నాయని, శాస్త్రీయ సలహాల ప్రకారం సమతుల్య పోషక నిర్వహణ పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.
వ్యవసాయ పరిశోధన కేంద్రం, తాండూరు కు చెందిన శాస్త్రవేత్త డా. టి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞానమార్గం లేని కీటకనాశక వాడకం వల్ల భూసారంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, అలాగే తేనెటీగలు, కీటకశత్రువుల వంటి మేలైన జీవుల జీవనాన్ని కూడా హానికరంగా ప్రభావితం చేస్తోందని అన్నారు. సేంద్రియ మరియు సమతుల్య పద్ధతులు, ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ (%ఖావీ%) పద్ధతులు అనుసరించాలని సూచించారు.
పరిగి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు డి.ఎస్. లక్ష్మీకుమారి రైతులు విత్తనాలు,ఎరువులు, ఔషధాలు కొనుగోలు చేసినప్పుడు అందుబాటులో ఉన్న బిల్లులు, రశీదులను తప్పనిసరిగా సేకరించి భద్రపరచుకోవాలనీ, ఎందుకంటే అవి పంట నష్టాల సందర్భాల్లో పరిహారం కోసం అవసరమవుతాయని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి వీరస్వామి మాట్లాడుతూ, పంట మార్పిడి అనేది సాంకేతిక వ్యవసాయంలో కీలకమైన అంశం అని అన్నారు. పంట మార్పిడి వల్ల భూసారం మెరుగవుతుందని, కీటకాల జీవ చక్రం అంతరించిపోతుందని, తద్వారా పంటల ఆరోగ్యం మెరుగవుతుందని వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రీయంగా ఆధారిత, తక్కువ ఖర్చుతో కూడిన, ప్రకృతి అనుకూలమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెరిగింది.శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో ముఖాముఖిగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులు -13 దరఖాస్తులు...

### తాండూర్ తాసిల్దార్ తారాసింగ్



తాండూర్ రూరల్ మేజర్ జూన్ 5:- తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ పేర్కొన్నారు గురు వారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ బిజ్వర్, గోపనపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు గ్రామల రైతుల నుండి 13 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు డాక్యుమెంట్లు లేని వాళ్ళు పూర్వపు తప్పులు పడిన వాటికీ సంబంధించినవి సరి చేసుకోవాలని సూచించారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్లుప్తంగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఉప తాసిల్దార్ లలిత ఆర్ ఐ గోపి, జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ వీఆర్ఏలు అధికారులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 5 తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నేడు తాండూరు తాండూరు పట్టణంలోని శ్రీ భావిగ భద్రేశ్వర స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. 11:00%ూవీ% పట్టణంలో పలు శుభకార్యాలకు హాజరువుతారు. 2:30%ూవీ% తాండూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(%+జీజ%)లో తాండూరు నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన వంట పాత్రలను పంపిణీ చేస్తారు. 3:30%ూవీ% ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులుపాల్గొనగలరని మనవి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## మోది ప్రభుత్వం జూన్ లోనే పంపిణీ చేస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం



బషీరాబాద్ మేజర్ న్యూస్ జూన్ 5):రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని మోడీ ప్రభుత్వం ప్రజలకు మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడానికి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వికారాబాద్ జిల్లా భాజపా మాజీ గీత సెల్ కో కన్వీనర్ శివ గౌడ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు జూన్ నెలలో మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వడం ఒక మోదీ ప్రభుత్వానికి సాధ్యం అని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చేది కేంద్ర ప్రభుత్వమే రాబోయే వర్షాకాలంలో పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఒకేసారి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యం చేస్తున్న కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వనికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని వ్యాఖ్యానించారు రాబోయే రోజుల్లో భారీ వర్షాలు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున రేషన్ బియ్యం పంపిణీ చేయడానికి రవాణా చేయడానికి ఇబ్బంది అవుతుందని ముందు చూపుతోనే మోది ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు జూన్ 1 తేది నుండీ 30 తేది వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల భాజపా మాజీ గీత సెల్ కో కన్వీనర్ శివ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు భారతదేశం

# పర్యావరణ రక్షణ ప్రతి ఒకరి బాధ్యత..

## మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం కావాలి : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : భావితరాలకు మంచి పర్యావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వారి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటడం, సంరక్షించడం దినచర్యలలో భాగం కావాలని పిలుపునిచ్చారు. అటవీ శాఖ కార్యాలయాన్ని చూస్తే చాలా చూడ ముచ్చటగా ఆహ్లాదంగా ఉందని, కలెక్టరేట్ చుట్టూ కూడా ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ల అధికారికి సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే నినాదాన్ని తీసుకున్నారని, అందరం కలిసి ప్లాస్టిక్ పొల్యూషన్ లేకుండా చేయాలని, రూరల్, అర్బన్ ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..

పరిశ్రమల వలన గ్రీనరీ తగ్గిపోతుందని అందరూ తమవంతు కృషిగా పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నరసింహ కోరారు. రాబోయే వనమోత్సవ కార్యక్రమాల్లో అన్ని శాఖలు తమకు ఇచ్చిన లక్ష్యాలను అధిగమించి మొక్కలు నాటాలని తెలిపారు.

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...

మొక్కలు లేకుంటే సమస్త జీవరాసికి మనుగడలేదని అన్ని వనరులు చెట్ల నుండే వస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి రాంబాబు అన్నారు. మొక్కలను పరిరక్షించడం కొరకు ప్రభుత్వం చట్టాన్ని తెచ్చి మొక్కలు కాపాడే పరిస్థితి ఏర్పడిందని, చెట్లను నరకడం వలన భూతాపం పెరిగిపోయి మనుగడకు కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు భావితరాల కొరకు మనమందరం మొక్కలు నాటి కాపాడి భావితరాలకు బంగారు బాట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ వివి అప్పారావు, ఎస్సీ కార్పోరేషన్ శ్రీనివాస్ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, అధికారి శ్రీనివాస్, డిసిఓ పద్మ, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డీఓ వేణుమాధవ్, ఎఫ్ఆర్ఓ ఎస్ ఆనందరెడ్డిలతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.




# జిల్లాలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ..

▶▶ ధాన్యం కొనుగోలు పూర్తి.. ▶▶ కేసులు నమోదు అయిన మిల్లర్లపై కఠిన చర్యలు..

▶▶ జిల్లా చివరి కార్డు వరకు మూడు నెలలకు ఒకేసారి సన్నబియ్యం పంపిణీ కొనసాగుతుంది : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లాలో ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి అయిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సివిల్ సప్లై అధికారి, డియం, డిఆర్‌డిఏ పిడి, మెప్మా, డిసిఓ, వ్యవసాయ అధికారులతో ధాన్యం కొనుగోలు పూర్తి అయిన సందర్భంగా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి, మెప్మా, సహకార సంఘాలు, మార్కెటింగ్‌లు లాంటి వివిధ శాఖలు సమన్వయము చేసుకుంటూ జిల్లాలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినందుకు అధికారులను అభినందించారు. ట్రక్ షీట్ ఆన్లైన్‌లో నమోదు చేసిన 48 గంటలలోనే రైతులకి డబ్బులు జమ చేయటం జరుగుతుందని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి ప్రతి సెంటర్‌లో పాడి క్లినర్స్ ఉండేలా కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డిఆర్‌డిఏ పిడిని, డిసిఓలను ఆదేశించారు. కేసులు నమోదు అయిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి మిల్లులపై రోజువారి నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం జూన్, జులై, ఆగష్టు (3) నెలలకి కలిపి ఒకేసారి సన్న బియ్యం చివరి కార్డు వరకు అందేలా జూన్ 30 వరకు పంపిణీ కొనసాగుతుందని లబ్ధిదారులు ఒకేసారి రేషన్ షాపులకి ఎక్కువగా వస్తే ఎక్కువ సేపు నిల్చోవాల్సి వస్తుంది కాబట్టి రోజు కొంతమంది వచ్చేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, సివిల్ సప్లై డియం ప్రసాద్, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ పద్మ, మెప్మా పిడి రేణుక, అగ్రికల్చర్ అధికారి ప్రణవి, సివిల్ సప్లై డిటిలు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

## చైనా-పాకిస్తాన్‌కు ఏజెంట్ రాహుల్ గాంధీ : కొండా విశ్వేశ్వరరెడ్డి ఎంపీ



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత ప్రధాని ప్రధానమంత్రి నరేంద్ర 11 సంవత్సరాల పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో జిల్లా ముఖ్య నాయకుల వర్క్ షాప్ ఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ "11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం" చేస్తూ. శత్రుదేశం కవ్వింపు చర్యలతో దేశ ప్రజలను పొట్టన పెట్టుకుంటే ఆపరేషన్ సింధూర్ తో మహిళ మేజర్లతో తగిన బుద్ధి చెప్పడం దేశంలోని ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకొస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కరోనా సమయంలో కోవిడ్ వాక్సిన్ ప్రపంచ దేశాలకు పంపించి జీవం పోశారని అలాగే ప్రపంచ స్థాయిలో భారతదేశానికంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావడం కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైందని నరేంద్ర మోడీ గారు వ్యక్తి కాదు వ్యవస్థీకృత శక్తి అని అన్నారు.ఎవరు ఈ రాహుల్ గాంధీ .. ? "భారత సైన్యాన్ని 'ఆపరేషన్ సింధూర్ ని' భారత రక్షణ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడుతూ చైనా మరియు పాకిస్తాన్‌కు ఏజెంట్‌గా రాహుల్ గాంధీ ప్రవర్తన'

దేశంలో ప్రతిపక్ష నేతగా ఉంటూ, అంతర్జాతీయ వేదికలపై దేశాన్ని కించపరిచే విధంగా ప్రస్తావిస్తూ, విదేశీ శత్రు దేశాలకు అనుకూలంగా కనిపిస్తున్న ఆయన ప్రవర్తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి అన్నారు.జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాలు మరియు మండలాలలో కార్యశాలలు కార్యక్రమాలు డిజిటల్ పోటీ పరివర్తన, జిల్లాస్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ మండల స్థాయి సంకల్ప సభ శక్తి కేంద్ర స్థాయి రచ్చబండ మరియు సాహిత్య పంపిణి యోగా శిక్షణ పర్యావరణ పరిరక్షణ ఇలాంటి వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పట్నం కపిల్ గారు, జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్,గుంట్ల సత్యం ,పల్లా జితేందర్ రెడ్డి,గుర్రం ప్రవీణ్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు, పోతంశెట్టి రవీందర్ గారు, సిఎన్ రెడ్డి,వేముల అశోక్,పడమటి జగన్మోహన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా,జాయినపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి గారు,పట్నం శ్రీనివాస్,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,యాదిరెడ్డి,సుర్వి శ్రీనివాస్,కాదూరి అచ్చయ్య,తరుణ్ రెడ్డి,మధురి,డివిల్ ఎన్ గౌడ్,మహమ్మద్, రత్నపురం బలరాం,బొర్ర రాకేష్,ఉదయగిరి విజయ్,సుదర్శన్,రవీందర్ రెడ్డి,సదానందం,సహేశ్,ఆకుతోట రామకృష్ణ,రాళ్లబండి కృష్ణచారి, మల్లిక,మంగు నరసింహారావు,మరియు మండల కన్వీనర్,కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

**-ప్రొసీడింగ్ జారీ చేసిన డీఈఓకు కృతజ్ఞతలు తెలిపిన**

**- టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు : గార్లపాటి కృష్ణారెడ్డి**

నల్గొండ మేజర్ న్యూస్ : ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 ఫీజు రాయితీ ప్రొసీడింగ్ ను జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి గురువారం జారీ చేసినందుకు

కేయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, పలువురు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గార్లపాటి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరుతూ డీఈవో బొల్లారం బిక్షపతికి బుధవారం వినతి పత్రం సమర్పించి నా వెంటనే స్పందించి జిల్లా విద్యాధికారి ప్రొసీడింగ్ ను జారీ చేసినందున

కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరం అన్నారు. దీనికి స్పందించిన డిఇఓ,అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు అందించడానికి అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కల్పించిన 50 శాతం రాయితీని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏదైనా పాఠశాల యాజమాన్యం వినకపోతే,దానిని తన దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు టియుడబ్ల్యూజే ( ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె నాగయ్య, మాధురి యాదగిరి, ఏరెట్ల చంద్రశేఖర్ రెడ్డి, వంగాల శ్రీనివాసరెడ్డి, దోటి శ్రీనివాస్, జిల్లా యాదయ్య, సుధాకర్, అంజయ్య, దశరథ, సమద్, వెంకటేశ్వర్లు, అశోక్, రామకృష్ణ, కృష్ణ, రాంప్రసాద్, సత్యం, సోమ చంద్రశేఖర్, రాంప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.